


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,26 జనవరి 2026

8 పేజీలు


# మహా కుంభం - పోటెత్తిన జనం

- నేడు మహా యాత్ర
- గంగానమ్మ జాతరకు భారీగా ఏలూరుకు తరలి వచ్చిన ప్రజలు
- అందరూ సహకరించాలి
: ఎమ్మెల్యే చంటి విజ్ఞప్తి
- భద్రత పర్యవేక్షించిన ఐజి అశోక్ కుమార్,ఎస్పీ కిషోర్









**ఏలూరు,సూర్యప్రతినిధి** : ఏలూరు నగరంలో భక్తులు పో టెత్తారు. వేలాదిమంది బంధువులు తమ ఆప్తుల ఇళ్ల కు తరలివచ్చారు. తూర్పు వీధి దగ్గర నుంచి పవర్పేట వరకు గంగానమ్మ జాతర ఉప్పొంగేది ఆదివారం తెల్లవారుజాము నుంచి పెద్దఎత్తున మహిళలు తూర్పు వీధి, పవర్‌పేట,ఆదివారపు పేట, లక్ష్మీవారపు పేట, దక్షిణపు వీధి పరిధిలో గంగానమ్మ దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ముందస్తుగా జాతర నిర్వాహకులు, పోలీసులు ఎక్కడికక్కడ బారికెట్లు ఏర్పాటుచేసి, భక్తులకు దర్శనం సులభంగా అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు.తూర్పు వీధి గంగానమ్మ దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు బారులు దిగారు తీరారు గడిచిన శతాబ్ది కాలం చరిత్ర కలిగిన తూర్పువీధిగంగానమును దర్శించుకునేందుకు ఎక్కువమంది ఈసారి కూడా ఆసక్తి చెప్పారు. ఈ కారణంగా కారణంగా తూర్పు వీధి ఆదివారం నగరం కిటకిటలాడింది. ఐజిఅశోక్‌కుమార్ ఎస్పీ కిషోర్, ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ నూర్జహాన్ పెదబాబు ఈడా చైర్మన్ శివప్రసాద్‌జాతర జరిగే ప్రాంతాలనుగడిచినమూడు రోజులుగా నిత్యం సందర్శిస్తూ వచ్చారు ఎక్కడ దర్శనం సందర్భంగాతొక్కిసలాటకు అవకాశం లేకుండా పదే పదే





సమీక్షించారు. జాతర నిర్వాహకులకు తగు జాగ్రత్తలు సూచనలు జారీ చేశారు. తగ్గట్టుగానే స్థానికంగా అందర్నీ అప్రమత్తం చేస్తూ వచ్చారు నిబంధన ప్రకారం అంత వ్యవహరించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.జాతరసందర్భంగా వేలూరు నగరవంతట ఆదివారం కిక్కిరిసి కనిపించింది. తూర్పు వీధిలో పచ్చడికి సందడి చోటు చేసుకుంది నగరానికి తరలివచ్చిన వేలాదిమంది బందుమిత్రులు ఆదివారం మధ్యాహ్నం నాటిక గంగానమ్మ దర్శనం కోసంబారులు తీరికనిపించారు.ఆదివారం గంగా నమ్మకు జాతకజరిగే ఐదు ప్రాంతాల్లో పెద్దఎత్తున మహాకుంభాభిషేకం నిర్వహించారు మహిళలు తెల్లవారుజాము నుంచి సద్దెలతో ఆలయాలకు తరలివచ్చి కుంభం సమర్పించారు ఒకవైపు మహా కుంభ సమర్పణ జరుగుతుండగానే ఇంకోవైపు గంగానమ్మ ఆది మహాలక్ష్మి వినుకొండ అంకమ్మ పోతురాజుబాబు భక్తులు సందర్శించడానికి తరలివచ్చారు ఎక్కడికి అక్కడ

- తరువాయి 2లో..

## మంత్రి లోకేష్‌తో ఎంపీ పుట్టా మహేష్ భేటీ




**ఉండవల్లి/ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఐటీ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,దావోస్ పర్యటన విశేషాలు,ఏలూరు పార్లమెంట్ సమస్యల గురించి కొంతసేపు చర్చించినట్లు ఎంపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియచేసింది.

## మైదాన ప్రాంత పొలాల్లో పులి 'వేట'

- దిప్పకాయలపాడులో 3 పశువులపై దాడి - 2 హతం
- డ్రోన్‌ల ద్వారా కదలికలు గుర్తింపు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల హెచ్చరిక







**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** : గత 5రోజులుగా బుట్టాయగూడెం మన్య ప్రాంత గ్రామాలు, అడవులు, రైతుల పొలాల్లో సంచరించిన పెద్దపులి శనివారం రాత్రి మైదానప్రాంతంలోని కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు రైతుల పంటపొలాల్లో నడయాడింది. కాకర్లవివేకానంద,కామినేని ఆనందరావులకు చెందిన పొలాల్లోకి వెళ్లి కట్టి ఉన్న 3 పశువులపై దాడి చేసింది. పులివేటలో 1 గేదె,1 ఆవు మరణించగా మరో ఆవుఎదురుతిరిగి స్వల్పగాయాలతో పారిపోయి, ప్రాణాలు దక్కించుకుంది. బుట్టాయగూడెం మండలం పొలాల్లోనుంచి కోయరాజమండ్రి మొక్కజొన్న తోటల నుంచి కొయ్యలగూడెం మండలంలోని బిల్లిమిల్లి - కన్నాపురం రోడ్‌దాటి కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు పంట భూముల్లోకి ప్రవేశించింది. పామయల్ తోటలో కట్టివున్న ఒక గేదెపై దాడి చేసి చంపింది. దానిపొరుగున ఉన్న మరో పంట భూమిలో ఒక ఆవుపై దాడి చేసి చంపింది. ఆ ప్రక్క పొలంలో కట్టి వున్న మరొక ఆవుపైదాడిచేయగా అది తప్పించుకుని స్వల్పగాయాలతో బయటపడింది. ఈ విషయాన్ని రైతులు అటవీఅధికారులకు తెలియజేయడంతో కన్నాపురం రేంజ్ అధికారి నాయకత్వంలో అటవీ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలికి వచ్చారు.పొలాల్లో పులిదాడి చేసిన ప్రాంతాలను పరిశీలించి, చనిపోయిన పశువుల మృతదేహాలకు పంచనామానిర్వహించారు.తరువాతఅటవీ అధికారుల బృందాలు పులి అడుగుజాడలను

- తరువాయి 2లో..

## అత్యధిక ఓటర్ల నమోదుకు అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ నాగరాణి



**విజయవాడ /భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదుకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ చే జిల్లాకలెక్టర్‌చదలవాడ నాగరాణిఅవార్డును అందుకున్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమానికిరాష్ట్ర చీఫ్ విజయానంద్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిఇవో వివేక్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదుకు

- తరువాయి 2లో..

# స్థల వివాదంలో ఇరు వర్గాల ఆరోపణలు





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థల వివాదములు ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది, సుమారు 70 సంవత్సరాల నుంచి కొబ్బరి తోటలో కౌలుకు చేస్తూ నివసిస్తున్న కుక్కల చిట్టిబాబు తన తాత తరం నుండి చేస్తున్నారని, యజమాని తండ్రి వ్రాత పూర్వకంగా ఇచ్చారని ఆరోపిస్తున్నారు, కౌలు దారి కుటుంబ సభ్యులు చెబుతున్నారు, భూ యజమాని, తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి వేరొక వ్యక్తులకు అమ్మారని ఆరోపిస్తూ స్థలాన్ని ఖాళీ చేయాలని పట్టు పదుతున్నారు, విరువర్గాలు గతంలో కోర్టును ఆశ్రయించారు,అయితే ఒక కౌలు దారి కుటుంబం తమకు చెందినదని స్థలం చుట్టూ ఫెన్సింగ్ నిర్మించడం,పురాతన బిల్డింగును పగల కొట్టేందుకు ఉపక్రమించారు, దీనిపై తోట యజమాని పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు, స్థలాన్ని వేరొక వ్యక్తికి కౌలు రైతు అమ్మడంతో పెద్ద మనుషుల్లో సిట్టింగ్ జరిగిన అది దారికు రాకపోవడంతో వివాదం ముదిరింది,భూ యజమాని తమ వద్ద పాస్పుక్కులు వన్ బి అడంగల్ చూపించి మా పేరును ఉన్న భూమిని వేరే ఒకరికి అమ్మడంపై నిలదీశారు,అయితే కౌలుకు చేస్తున్న వ్యక్తులు దళితులపై దౌర్జన్యానికి దిగి భూ యజమానులు బెదిరిస్తున్నారని పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు,

## బ్రహ్మర్షి పితామహ పత్రీజీ పిరమిడ్ ధ్యానమందిరం వద్ద ఉచిత ధ్యానశిక్షణ



పెనుమంత్ర,మేజర్ న్యూస్ : పెనుమంత్ర గ్రామంలో భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే నిర్మించిన బ్రహ్మర్షి పితామహ పత్రీజీ పిరమిడ్ ధ్యానమందిరం వద్ద ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ డా. శివ పాల్గొని జ్ఞానబోధ చేసి ధ్యానశిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ విడవని పట్టుదలే విజయరహస్యం అని,గుణాతీతుడు మాత్రమే గుణవంతుడు అని,ధ్యానగురువు పత్రీజీ ప్రబోధించిన ధ్యానసాధన ద్వారా మన వాస్తవానికి మనమే సృష్టికర్తలమని తెలుసుకుంటామని అన్నారు. నిర్వాహకులు శివని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కె.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేది ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి వీరవాసరం శ్రీ సీతారామస్వామి దేవస్థానం లోనుమ పూర్ణిరాత్రి పౌర్ణమి ధ్యానం కార్యక్రమం నకు రావలసినదిగా ఆహ్వానించి పోస్టర్ ను ఆవిష్కరింపజేసారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యానులు తోట మధు,భూపతిరాజు రాధ, యం.లక్ష్మి, మౌనిక,నాగ ధనలక్ష్మి, తులసమ్మ పద్మ, ,వెంకట్రామయ్య, పడాల సూర్యనారాయణ రెడ్డి, సత్యవతి,రమ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామ ఫారెస్ట్ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 11500 నగదును 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయటం జరిగిందని స్థానిక ఎస్సై రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మహా కుంభం - పోటెత్తిన జనం

మొదటిపేజీ తరువాయి

భక్తి పారవశ్యం తొంగి చూసింది భక్తిశ్రద్ధలతో సాయంత్రం వరకు దక్షిణపు వీధి ఆదివారం పేట లక్ష్మీవారపు పేట పవర్ పేట ప్రాంతాల్లో మహాకుంభంలో పాల్గొనేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తూనే ఉన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి గంగానమ్మ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు దూర ప్రాంతాలు హైదరాబాద్, రాజమండ్రి, విశాఖపట్నం గుంటూరు,ఒంగోలు శ్రీకాకుళం కర్నూలు నుండి ప్రాంతాల నుంచి కూడా బంధువులు తరలివచ్చారు. ఈసారి జాతర జరుగుతున్న సందర్భంగా ఏలూరు నగరంలో సంక్రాంతిని చేసుకోలేదు జాతర సందర్భంగా సంక్రాంతికి బదులుగా ఇప్పుడు బంధువులను ఆహ్వానించి వస్త్రాలుసమర్పించివిందు సమకూర్చారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దంపతులు అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు.

**- జాతర రికార్డ్** -ఏలూరు నగరంలో జరుగుతున్న జాతరకు రికార్డు సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు . దీంతో ఏలూరు నగరం ఆదివారం తెల్లవారుజాము నుంచి కిటకటలాడింది. ఏ వీధి చూసినా భక్తుల రాకపోకల తోనే కనిపించింది. గతంలో కంటే భిన్నంగా ఏలూరుకు జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది ఇది కాకుండా శ్రీకాకుళం నుంచి ఏలూరు వరకు పెద్ద ఎత్తున బంధుమిత్రులు ఏలూరులోని తమ ఆప్తులు ఇళ్లకు చేరుకున్నారు.ఈ నేపథ్యంలోనే వీరంతా గంగానమ్మ దర్శనం కోసం ఆసక్తి చూపారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఎటు చూసినా ఒకవైపు నాటు కోళ్ళ, మేకలు, గొర్రెలు లను అమ్మవారికి సమర్పించేందుకు ప్రతి ఇంట్లోనూ భక్తులు ఆసక్తి చూపించారు కిటలాడే ఎప్పుడు రద్దీగా ఉండే ఆర్ పేట మార్కెట్ వెలవల పో గా, వన్ టౌన్ మార్కెట్ మాత్రం జనంతో నిండింది.అలాగే మార్కెట్ లకు జనం పోటె త్తడం తో భారీ వ్యాపారం జరిగింది.ఎమ్మెల్యే బడేటి చంటి, గంగానమ్మ ను దర్శించి,నిర్వాహకులకు సూచన చేశారు..జాతర ఆదివారం, సోమవారం కీలకం కాబట్టి ఆమేరకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే చంటి అన్నివర్గాలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గా తానుండగా జాతర జరగడం అదృష్టమని వ్యాఖ్యానించారు.ఇది ఇలా ఉండగా జాత జరిగే ప్రాంతాన్నింటిలోనూ పోలీసులు గట్టి మెగా ఏర్పాటు చేశారు ఎక్కడికి ఎక్కడ డ్రోన్లు ఏర్పాటు చేసి కదలికలను నమోదు చేశారు ఎక్కడ రద్దీగా ఉంటే అక్కడకు పోలీస్ బలగాలు చేరుకొని తగిన ఏర్పాట్లు చేశాయి.

**- నేడు గంగానమ్మ మహాయాత్ర -** గంగానమ్మ జాతరలో సోమవారం జరగనున్న మహాయాత్ర అత్యంత కీలకం. గడిచిన కొద్దిరోజులుగా భక్తుల పూజలు అందుకున్న గంగానమ్మ, ఆది మహాలక్ష్మి, వినుకొండ అంకమ్మ, పోతురాజు బాబు లను సోమవారం మేడల నుంచి పార్ల బండి కొర్ల బండికి చేర్చి,అత్యంత ఆర్భాటంగాసాగానంపుతారు. తూర్పు వీధి గంగానమ్మను సాగానంపే కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడ తొక్కిసలాట కు తావు లేకుండా కార్యక్రమం సజావుగా సాగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం నాడే పవర్ పేట,ఆదివారం పేట గంగానమ్మ అమ్మవారిని ఉమ్మడిగా సాగనంపుతారు. తూర్పు వీధి,దక్షిణపు వీధి లక్ష్మి వారపు పేట అమ్మవారిని మాత్రం విడివిడిగాని సాగనంపుతారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో చేయనుండగా, ఉదయం నుంచి అర్ధరాత్రి పొద్దుపోయేంతవరకు సాగే యాత్రలో మధ్యానికి తావు లేదని ఇప్పటికే పోలీసులు ఆంక్షలు విధించారు. అలాగే ఏలూరు చేరుకునే ఆర్టీసీ బస్సులతో సహా ఇతర వాహనాలను ప్రత్యేక మార్గాల మీద చేరుకునేలా సూచనలు చేశారు.యాత్ర సాగే మార్గంలో వాహనాలు రాకపోకలను పూర్తిగా నిషేధించారు.

## మైదాన ప్రాంత పొలాల్లో పులి 'వేట'

మొదటిపేజీ తరువాయి

సంచరించిన బాట పాదముద్రలను పరిశీలించారు.వేట ముగించుకున్న పులి మొక్కజొన్న పంట భూములలోంచి నడిచి వెళ్లి తప్పించుకున్నట్లు గుర్తించారు. అయితే మధ్యాహ్నం 3 గంటల సమయంలో పులిఆచుట్టు ప్రక్కల ప్రాంతా ల్లోని వర్జీనియా పొగాకు తోటల్లో దాగి ఉన్నట్లు తరువాత తప్పించుకున్నట్లు గుర్తించారు. ద్వారకా తిరుమల మండలం వైపుపులి వెళుతున్నట్లుగా అది నడిచి వెళ్ళిన బాటను బట్టి అధికారులు అనుమాని స్తున్నారు. కాగా,అటవీ అధికారులు పులిని పట్టుకోవ డానికి విస్తృత ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రైవేట్ డ్రోన్లు ద్వారా పులి జాడను పసిగట్టారు. పులిని పట్టుకోవడానికి బోన్లును కూడా తెప్పించినట్లు అటవీ అధికారులు తెలిపారు. గత నాలుగు రోజులుగా పులి బుట్టాయగూడెం మండలంలోని 7,8 గ్రామాల్లో సంచరించి,5 ఆవులను,3 గేదెలను వేటాడి చంపింది.తాజాగా కొయ్యలగూడెం మండలం పొలాల్లో మరో 2 పశువులను చంపింది.కోయరాజమండ్రి భూముల్లో కూడా ఒక పశువును వేటాడింది. వన్యప్రాణి సంరక్షణ అధికారులు బుట్టాయగూడెం మండలంలోని పులి సంచరించి, ఆవులపై దాడి చేసిన ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలను 2 రోజుల క్రితం ఏర్పాటు చేశారు. వాటిని అక్కడ నుండి కొయ్యలగూడెం మండలంలోని పులి సంచార ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.కాగా,పులి మైదాన ప్రాంత పొలాల్లో ప్రవేశించినందున కొయ్యలగూడెం మండలంతో పాటు,మిగిలిన మండలాల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రుళ్ళు బయటకు రాకూడదని అటవీ అధికారులు ప్రకటించారు.

– తెలంగాణ నుంచి పులి ప్రవేశం

తెలంగాణ ప్రాంతంలో పులల గణన జరుగుతోంది. ఆ అలికిడికి ఈ పులి తప్పించుకుని, ఏలూరు జిల్లా అటవీ ప్రాంతంలోని అభయారణ్యంలో ప్రవేశించి ఉండవచ్చని, అధికారులు భావిస్తున్నారు. గత నెలలో పాపికొండల అభయారణ్యంలో పులల గణన జరిగింది. ఆ సమయంలో పులులు ఏవీ ఈ ప్రాంతంలో ఉన్నట్లు ఆధారాలు లభించలేదు. ఆ తరువాతనే పులి అశ్వారావుపేట మండలంలోని కావడిగండి గ్రామ పొలాల్లో పచ్చిక బయళ్ళలో మేతమేస్తున్న పశువులపై దాడి చేసి, చంపిందని అధికారులు గుర్తించారు. అక్కడ నుండి ఏలూరు జిల్లా పాపికొండల అభయారణ్యంలో ప్రవేశించినట్లు అధికారులు భావిస్తున్నారు.

## అత్యధిక ఓటర్ల నమోదుకు అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

మొదటిపేజీ తరువాయి

తీసుకున్న ఉత్తమ చర్యలను గుర్తిస్తూ ఎంపిక చేసిన "ఉత్తమ ఎన్నికల విధానాల అవార్డు - 2025ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిఇవో వివేక్ యాదవ్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ చే కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి అందుకున్నారు.మొత్తం 12 జిల్లాలను వివిధ అంశాలలో ఎంపిక చేయగా,అత్యధిక ఓటర్ల నమోదు విభాగంలో ఒక్క పశ్చిమగోదావరి జిల్లా ఎన్నికల అధికారిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది అభినందించిన వారిలో ఉన్నారు.

## వంతెనపై నుండి పడి యువకుడి మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** భీమవరంలోని జువ్వలపాలెం దుర్గాపురానికి చెందిన కలం రమేష్ అనే యువకుడు ఏలూరు నగరంలో జరిగేజాతర కోసం బంధువుల ఇంటికి లక్ష్మి వారపు పేట వచ్చాడు. ఆదివారం రాత్రి ఏలూరు పాత బస్టాండ్ దగ్గర గల వంతెన పై నుండిఅతను కింద పడ్డాడు. అయితే అతను ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడా? మద్యం మత్తులో పైనుండి కిందపడ్డాడా అన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై ఏలూరు టూ టౌన్ పోలీసులు విచారణ చేపట్టారు, అతని చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి





**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ లో జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి అయినవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద దయాస్ లు, రెండు చిన్న దయాస్ లు, ఒక గ్యాలరీ, స్టాల్స్, వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేడుకల నిర్వహణ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ ను అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, తదితర పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటరు కూడా ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం,ఓఆర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అధికారులందరూ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పని చేయాలని కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న దృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ను అలంకరించిన రంగు రంగుల విద్యుత్ బల్బులు కనువిందు చేస్తున్నాయి.

## ఓటు వజ్రాయుధం - సద్వినియోగం చేసుకోవాలి




**ఉండి,మేజర్ న్యూస్:** ఓటు వజ్రాయుధం వంటిదని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉండి తాహసిల్దార్ కావడి నాగార్జున అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో పలువురు సీనియర్ ఓటర్లకు ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఎన్. రామనాథరెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు తాహసిల్దార్ నాగార్జున చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఓటర్లకు ఓటు నమోదుపై మరియు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన గ్రామ రెవిన్యూ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటును నోటుకు అమ్ముకోవద్దని ఓటు నేటి బాలల భవిష్యత్తుకు మీరు వేసే ఓటు బంగారు బాట అని వారు అన్నారు. అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ తాహసిల్దార్ కార్యాలయం నుండి పెద్ద వంతెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ పెద్ద వంతెన సెంటర్లో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉండి మండలానికి సంబంధించి పలువురు అధికారులు,డి పి ఎల్ వో లు, వీఆర్వోలు, వీఆర్ఏలు తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షులు రామరాజుకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**నరసాపురం,మేజర్ న్యూస్:** టీడీపీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన మంతెన రామ రాజుకి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భూపతి నరేష్, సంకు భాస్కర్ నాయుడు,అనంతరం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేసిన భూపతి నరేష్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంకు భాస్కర్ నాయుడు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,హాస్పిటల్ డైరెక్టర్ కాగితం వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, భోగి రెడ్డి ముత్యం వేపూరి వాసు,తిరుమాని గోవిందరాజులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,కొవ్వలి అభిమానులు పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో రథసప్తమి సందర్భంగా శ్రీ ఉష ఛాయా సమేత సూర్య నారాయణస్వామి కి కళ్యాణము అభిషేకాలు నిర్వహించారు. బోగవల్లి శ్రీనివాస్ దంపతులు పీటలపై కూర్చుని స్వామివారి కళ్యాణాన్ని పురోహితులు బ్రహ్మశ్రీ రామం వారి నేతృత్వంలో నిర్వహించారు. గ్రామదేవత బలుసులమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజి నేతృత్వంలో వచ్చిన కమిటీ వారు పెద్ద సంఖ్యలో వాసవి మాత ఆలయానికి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ గాజులు అమ్మవారి ప్రతిమ భక్తులకు కమిటీ వారు అందజేశారు.

ఆలయ కార్యదర్శి ,వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలపాటి కృష్ణకుమార్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో మొట్టమొదటి సూర్యనారాయణ స్వామి దేవాలయం వాసవి మాత ఆలయంలో ఉండడం ప్రతి ఏడాది ప్రత్యేక పూజలు నిర్వహించటం అధిక సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అదే రీతిగా ఈ సంవత్సరం కూడా సుమారు 800 మంది భక్తులు పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, పేరూరి కాశయ్య, ప్రస్తుతం ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు చలంచర్ల మురళి, ఆంజనేయులు, హనుమంతు, వాసవి క్లబ్ డైరెక్టర్లు వనిత క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్య ప్రభ - చంద్రప్రభ వాహనాలపై చిన్న వెంకన్న తిరువీధి సేవ



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ప్రధాన దేవాలయాల్లో ఒకటైన చిన్న వెంకన్న ఆలయంలో రథసప్తని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వివిధ రకాల పుష్పాలాంకరణలతో ఏర్పాటు చేసిన సూర్యప్రభ వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు పూజలు జరిపి హారతులు ఇచ్చారు.అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులలో డోలు సన్నాయి మేళాలు కోలాట నృత్యాల నడుమ స్వామివారిని ఊరేగించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని హారతులు ఇచ్చి టెంకాయలను సమర్పించారు. సాయంత్రం ఏడు గంటలకు చంద్రప్రవాహనంపై స్వామి అమ్మవార్లను గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని హారతులు అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**పోడూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు తాహాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవమును తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ఆధ్వర్యంలో సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయనమాట్లాడారు.
అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఎనిమిది మంది సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువాతో కప్పి పూలమాలతో సత్కరించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రములు అందజేశారు. 80 శాతం పైబడిన ఓటరు మ్యాపింగ్ చేసిన ఉత్తమ బిఎల్వోలకు ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి. విజయ్ కుమార్, జిన్నూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, డీటీ సత్యనారాయణ, ఆర్ ఐ రాంబాబు, కార్యాలయ సిబ్బంది, బిఎల్వోలు, విఆర్వోలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** కార్మిక సంఘాలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం సిపిఐ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, ఆశ, మిడ్ డే మీల్స్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక సంఘాలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావటం దుర్మార్గమన్నారు. పార్లమెంట్లో ఎటువంటి చర్చ చేపట్టకుండా వాటిని అమలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేలా మోడీ సర్కార్ పనిచేస్తుందన్నారు. వృత్తిలో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారికి పరిహారం అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఫిబ్రవరి 12న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు చందా రమాదేవి కౌలూరి సైదా, కారం కుమారి,జి వెంకటేశ్వరి, పట్రా లీలావతి, నుపా వెంకమ్మ, ధర్మల కమల తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం ప్రాంతంలోనే ఆయుధ డిపో ఏర్పాటు చేయాలి



– తమ ప్రాంత అభివృద్ధి,ఉద్యోగాల కోసం ఎంపీకి విజ్ఞప్తి చేసిన యువత

**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని అధిగమించి కొయ్యలగూడెం మండలంలోనే నేవీ ఆయుధాగారం ఏర్పాటు చేస్తామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం ఎర్రంపేట, బయ్యనగూడెం గ్రామాలలో నిర్మించబోయే స్మశాన వాటికలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఒక విశేష ఘటన చోటుచేసుకుంది. బోడిగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన కొందరు ప్రజలు, యువతీ యువకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కలిశారు. తమ ప్రాంతానికి నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు తీసుకువచ్చిన ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. నేవీ ప్రాజెక్టును ఏర్పాటు చేయటం ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, 90 శాతం మంది ప్రజానీకం ప్రాజెక్టుకు అనుకూలంగానే ఉన్నారని, అవగాహన లేకుండా మాట్లాడే కొద్ది మంది మాటలు పట్టించుకోవద్దని ఎంపీని కోరారు.తనను కలిసిన గ్రామస్థుల నుద్దేశించి మాట్లాడిన ఎంపీ, 2500 కోట్లు ఖర్చుతో ఏర్పాటు చేయనున్న నేవీ ఆయుధ డిపో వల్ల 2000 మందికి ప్రత్యక్షంగా, మరికొన్ని వేలమందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని, ఒక సిటీ మాదిరిగా అన్ని రకాల సదుపాయాలతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టువల్ల ఎవ్వరికీ నష్టం జరగదని, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు దాదాపు రూ. 32 లక్షలకు పైన పరిహారం చెల్లిస్తామని,అర్హులైన నిరుద్యోగ యువతకు ప్రాజెక్టు ప్రారంభం ముందే ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

హామీలన్నీ నెరవేర్చిన తర్వాతే ప్రాజెక్టు మొదలుపెడతామని,డిపోను అడ్డుకోవాలని ఎవరైనా చూస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కొంతమంది తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నా, స్థానిక యువత చైతన్యవంతమై నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టుకు అనుకూలంగా ముందుకు రావటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.ఎంపీ పర్యటనలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కొమ్ముచిక్కాలలో వైభవంగా శ్రీవారి కళ్యాణం - గ్రామోత్సవం



**పోడూరు, మేజర్న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాల లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ద్వాదశ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అల్లుడు ఎస్ సంతోష్ రెడ్డి, హేమచంద్ర దంపతులు శ్రీవారి కల్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ ఆచార్యులు బిక్కవోలు కేశవ రామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తొలిత సంకల్పం పుణ్యాహవాచకం నిర్వహించారు. అనంతరం ప్రధాన హోమాలు, పాలిక నవ కుంభార్చన, మంత్రపుష్పాలు సమర్పించారు.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని అలంకరించిన వాహనంపై స్వామివారు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు కోలాటం నృత్యాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామ ప్రముఖులు, స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున గ్రామోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, అనంతలక్ష్మి దంపతులు, పితాని గిరిధర్ గోపాల కృష్ణ,పావని దంపతులు, పితాని వెంకట్ సురేష్, నాగ సాహిత్య దంపతులు, పితాని భానుచందర్ నాగ స్వాతి దంపతులు కూటమి నాయకులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాలకు విశేష సేవలు అందించిన బాబూ జగజ్జీవన్ రామ్





– విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారధి

**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** ఆగిరిపల్లి గ్రామంలో ఆదివారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దేశంలో దీర్ఘకాలంగా 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా చేసిన నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఆనాడు కేంద్రంలో వ్యవసాయ, కార్మిక, రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలు తెచ్చి, బడుగు బలహీనవర్గాలు వారికి సేవలు అందించిన గొప్ప నాయకులు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆనాడు కార్మికులకు పనిగంటలు 8 గంటలుగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడని గుర్తుచేశారు.

ఆనాడు అంటరాని తనం అస్పృశ్యతను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు చేపట్టిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆనాడు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్‌ను వదులుకుని మెరిట్ తో ఉన్నత చదువులు చదివిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకునివెళ్ళి ప్రభుత్వంలో అనేక సంస్కరణలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన గొప్ప నాయకుడని అన్నారు.

ఆయన ఆశయాలు ఆలోచనలు నెరవేరాలంటే దళితులంతా ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. దళితులంతా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే ఆయన కల నెరవేరుతుందని అన్నారు.

ప్రతీ పేద వాడికి తలెత్తుకొని జీవించడానికి నియోజకవర్గములో నేను,అమరావతిలో చంద్రబాబు ఉన్నారని అన్నారు. దళితులు అంటేనే ప్రేమ, నమ్మకం, విశ్వాసానికి మారు పేరని పేర్కొన్నారు. మీ హక్కులు మీ వాటా మీకు ఇవ్వమని బ్యాంకులను ప్రశ్నించే విదంగా మీరంతా కలిసి మెలిసి పోరాడాలని అన్నారు.త్వరలో మీకు కల్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## శ్రీ గంగానమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**– టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే,జాతర కమిటీ గౌరవాధ్యక్షులు బడేటి చంటి**





**ఏలూరు,మేజర్ న్యూస్:** శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలనీ టిడిపిపార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే,పవర్‌పేట జాతర కమిటీ గౌరవాధ్యక్షులు బడేటి చంటి ఆకాంక్షించారు.అలాగే నగరంలోని పలు ప్రాంతాల్లో జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడంతో పాటూ, అమ్మవార్లను ఘనంగా సాగనంపేందుకు సన్నాహాలు చేస్తూండడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం పవర్ పేట శ్రీ గంగానమ్మ, శ్రీ ఆదిమహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ,శ్రీ పోతురాజుబాబుల జాతర మేడ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర ముగింపు ఉత్సవాన్ని ప్రజలంతాబంధుమిత్రులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎఎంసి చైర్మన్, జాతర కమిటీ అధ్యక్షులు మామిళ్ళపల్లి పార్థసారధి మాట్లాడుతూ అమ్మవార్లను సాగనంపేందుకు చేసిన విస్తృత ఏర్పాట్లతో పాటూ ఊరేగింపు రూట్‌మ్యాప్‌ను వివరించారు. అలాగేఫిబ్రవరి 12వ తేదీన మహాఅన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు జవ్వాజి విఠల్,ఘంటా బాబ్జీ, కందుకూరి రవికుమార్ శర్మ,నౌడూరి వాసు,శీర్ల వాసు,బెల్లంకొండ మురళీధర్, గారపాటి వీరాస్వామి,ఎఎన్ఎస్ కేశవరావు,జాగాని సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ బోల్తా

## : 28 టన్నుల క్రూడ్ ఆయిల్ నేలపాలు



**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు మండలం శ్రీరామ వరం లో ఉన్న నాగ హనుమాన్ క్రూడ్ ఆయిల్ ఫ్యాక్టరీకి ఎడిబుల్ ఆయిల్ తరలిస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఆదివారం మధ్యాహ్నం దెందులూరు గ్రామంలో బోల్తా పడింది. పెదవేగి సీఐ రాజశేఖర్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు,28 టన్నుల క్రూడ్ ఆయిల్ రోడ్డుపై ఒలికిపోయింది,ఇది మండే స్వభావం లేని ఆయిల్ కావడంతో ప్రజలు భయపడినవసరం లేదని సీఐ తెలిపారు,ఆ రోడ్డుపై వెళ్లేటప్పుడు వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని సిఐ సూచించారు.

## శాంతరూపిణీ బాలవాసవి



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** వాసవి శాంతి ధామ్‌లో మరకత వాసవి అమ్మవారిని బాలవాసవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలవాసవి రూపంలో అమ్మవారిని రామ చిలుకలతో శోభాయమానంగా అలంకరించిన అమ్మవారి అలంకరణ భక్తులను మంత్రముగ్ధులను చేసింది.

ఈ సందర్భంగా స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రజల సంక్షేమం - నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కృషి





**– ఎంపీ పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఏలూరు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులంతా కలిసి పనిచేస్తున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గం జాలిపూడి గ్రామంలో వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, మైక్రో ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సేవ పట్ల ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చిత్తశుద్ధి చూసి తన వంటి యువ నాయకులు ఎంతో నేర్చుకుంటు న్నామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకూ ఉపయోగపడే విధంగా, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అంతకు ముందు జాలిపూడి గ్రామానికి చేరుకున్న ఎంపీకి ఎమ్మెల్యే చింతమనేని, గ్రామ, మండల పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా 51 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద జాలిపూడి గ్రామంలో నిర్మించే వాటర్ ట్యాంక్ కి శంకుస్థాపన,8 లక్షల వ్యయంతో నిర్మించిన మైక్రో ఫిల్టర్ ప్లాంట్ కు ఎంపీ ప్రారంభోత్సవం చేశారు.అనంతరం అదే గ్రామంలో 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే వెలమపేట మల్టీ పర్పస్ హాల్‌కు ఎంపీ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ కింద గత ఏడాదిగా అనుమతులు ఇచ్చి, శంకుస్థాపన చేసిన పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.దెందులూరు నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులకైనా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామాలలో అన్ని కులాలు, వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కష్టపడుతున్నామన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు పాత్ర కీలకం




**భీమడోలు ,మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు పాత్ర కీలకమని పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన అన్నారు. గ్రామ రెవెన్యూ కార్యాలయం వద్ద ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓటు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యం, ఇతర అంశాల గురించి వివరించారు. ఆపైన ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. పురవీధులలో ర్యాలీ చేపట్టారు. దీనిలో భాగంగా సీనియర్ ఓటర్లైన దత్తాడ అన్నపూర్ణ,జి.ఎ.నాయుడు, రామకృష్ణంరాజు లను శాలువాలు ,పూలదండలతో సత్కరించారు. ఆ తరువాత నూతన ఓటర్ల దరఖాస్తుదారులకు మంజూరైన ఓటు గుర్తింపు కార్డులను అందజేశారు. నూతన ఓటర్లైన లక్ష్మణ్, ధన,మారీష్ లకు మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.వి.ఆర్.ఓ.సాల్మన్ రాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మునగంటి రమేష్,ఎం.శ్రీను, బొబ్బా రమేష్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## రథసప్తమిలో పాల్గొన్న విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలో రథసప్తమి సందర్భంగా లలితమ్మ ఘాట్ వద్ద ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్?, నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.

ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులపై మండిపడ్డ మంత్రి కొలుసు



**– వీఆర్ఏ సస్పెన్షన్ కు ఆదేశం**

**– తాసిల్దార్, సబ్ రిజిస్టార్,ఎలక్ట్రికల్ ఏఈ పై ఆగ్రహం**

**చాట్రాయి, మేజర్ న్యూస్,** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను పట్టించుకోని అధికార యంత్రాంగం పై మండిపడ్డారు మండలంలోని చనుబండ గ్రామంలో ఒకరికి చెందిన భూమిని మరొకరికి చెందినట్లుగా సంతకం పెట్టిన వీఆర్ఏ భాషా ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ విభాగంలో తప్పులు తడకగా రికార్డులు ఆన్లైన్లో ఎక్కించి ప్రజలను ఇబ్బందులను గురిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది తీరుతేన్నులపై, తహసిల్దార్ బద్రు పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ చేసిన విస్సన్నపేట సబ్ రిజిస్టార్ తో ఫోన్లో మాట్లాడి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ రద్దు పరచాలని లేదంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి రిజిస్టార్ ను హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహించిన ఎలక్ట్రికల్ ఏఈ పై కూడా మంత్రి కన్నెర్ర చేశారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా అధికారులు ప్రజలకు న్యాయం చేయాలని, తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి 9 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి 80 కి పైగా వినతి పత్రాలు అందుకున్నారు.

వినతులను ఆయా శాఖల అధికారులు పరిశీలన చేసి వెనువెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, మోరంపూడి శ్రీనివాసరావు, మందపాటి బసవరెడ్డి, బొట్టు లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు సవరం రామారావు, పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీసూర్య భగవానుడికి మేయర్ దంపతుల విశేష పూజలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు పవర్ పేటలో వేంచేసిఉన్న శ్రీ సూర్య భగవానుడి ఆలయాన్ని దర్శించి స్వామివారికి విశేష పూజలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రెడ్డి మేయర్ దంపతులను సత్కరించారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ సత్తెమ్మ తల్లి జాతర



**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి మండలం పెద్ద పుల్లేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి మేళ తాళాలతో గరగ నృత్యాల నడుమ పురవీధులలో గ్రామానికి సంబంధించిన మహిళలు 108 కళాశాలను నెత్తిన పెట్టుకుని తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు వందలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ప్రసాదం అందించడం జరిగింది శ్రీ సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు, భీమవరం డిఎస్పి రఘువీర విష్ణు తదితరులు హాజరై శ్రీ సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు పెద్దపుల్లేరు గ్రామ ప్రజల మీదే కాకుండా ఉండి నియోజకవర్గ ప్రజల మీద కూడా ఉండాలని తాము శ్రీ సత్తెన్న తల్లిని కోరుకున్నట్లు వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు వారికి సాదర స్వాగతం తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడుగా తమనంపూడి ప్రమాణ స్వీకారం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు భీమవరం ఆనంద్ ఫంక్షన్ హాల్ నందు ప్రమాణ స్వీకారం చేసిన తమనంపూడి శ్రీనివాసరెడ్డి కి పలువురు టిడిపి నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు కర్రీ అచ్యుత రామారెడ్డి, చింతపల్లి రామకృష్ణ,గ్రామ టిడిపి అధ్యక్షులు కోనాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు తేతలి రాజారెడ్డి, తేతలి సోమిరెడ్డి,కోనాల ఆచారి, టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మజ్జి అచ్యుతరావు, రుబ్బి భాస్కరరావు, కారేపల్లి భాస్కరరావు, పెనుమంట్ర మండల అధ్యక్షుడు వెలగల బుల్లి రామిరెడ్డి ,ఆచంట మండల అధ్యక్షుడు చిలుకూరి సీతారాం ,జడ్పిటిసి ఉప్పల సురేష్ బాబు, బీర నరసింహమూర్తి ,తమ్మినీడి ప్రసాద్, ఆచంట మండల మాజీ కేత మీరయ్య,వెలగలేరు గ్రామ అధ్యక్షులు గుడిమెట్ల సతీష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మరిడయ్య ,తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చారిత్రిక ప్రసిద్ధి చెందిన జాతరకు విచ్చేస్తున్న ప్రజలకు శుభాకాంక్షలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** 150 సంవత్సరాల చరిత్ర కలిగి ఏడు సంవత్సరాలకు ఒకసారి 100 రోజులపాటు జరిగే ఏలూరు గ్రామ దేవతల జాతర ముగింపు సందర్భంగా ముందు రోజు జరిగే కుంభం పోసే కార్యక్రమం. రేపు జరిగే కొర్ల బండి ఊరేగింపు కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ఏలూరు నగరానికి విచ్చేసిన ప్రజలందరికీ, ఏలూరు నగర ప్రజలకు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు కుంభం పోసే కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించడం,మేడల్లో ఉన్న అమ్మవార్లను దర్శించుకోవడం కోసం ఉదయం ఆదివారపేట అమ్మవార్ల మేడలు వద్దకు మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు విచ్చేసి గంగానమ్మ తల్లి-మహాలక్ష్మమ్మ-వినుకొండ అంకమ్మ-పోతురాజు బాబులను దర్శించుకుని అమ్మవారు ఆశీర్వచనాలు పొందారు.మేడల వద్దకు విచ్చేసిన భక్తులను మేయర్ దంపతులు స్వయంగా మాట్లాడి ట్రాఫిక్, శానిటేషన్, క్యూ లైన్ లో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో నగరంలో శానిటేషన్, మంచినీరు,వీధిలైట్లు,ట్రాఫిక్ సమస్య అలాగే అమ్మవార్ల మేడలు వద్ద క్యూ లైన్ లో ఏర్పాట్ల విషయంలో భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకూడదని అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు ఇచ్చామని మేయర్ దంపతులు తెలిపారు. అదేవిధంగా రేపు జరగబోయే కొర్ల బండి ఊరేగింపులో తొక్కిసలాట భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చామన్నారు.శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య క్యాంప్ కార్యాలయం వద్ద నుండి,మేయర్ నూర్జహాన్ పెదబాబు తమ క్యాంప్ కార్యాలయం నుండి ఎప్పటికప్పుడే ఊరేగింపు పరిస్థితులను పర్యవేక్షిస్తుంటామని ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు తెలిపారు.

# అక్రమ సారా తయారీపై పోలీసులు చర్యలు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** పోలవరం డిఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు ,కుక్కునూరు ఇన్స్పెక్టర్ ఎం.రమేష్ ఆదేశాల మేరకు, కుక్కునూరు పోలీసులు అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కుక్కునూరు మండల పరిధిలోని తెల్లరాయిగూడెం కివ్వాక గ్రామ పరిధి అటవీ ప్రాంతంలో రహస్యంగా సారా బట్టీలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో సుమారు 1200 లీటర్ల సారా ఊటను పోలీసులు గుర్తించి, సంఘటనా స్థలంలోనే దానిని పారబోసి ధ్వంసం చేశారు.

సారా తయారీకి ఉపయోగిస్తున్న పెద్ద పాత్రలు, డ్రమ్ములు, ఇతర పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సారా బట్టీలు ఎవరికి సంబంధం చినవి అనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.నిందితులను గుర్తించి వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.అక్రమ సారా తయారీ, రవాణా లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజారెడ్డి హెచ్చరించారు.గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు గాని డయల్ 112 కు సమాచారం తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో కుక్కునూరు పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# భీమడోలులో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం






భీమడోలు,మేజర్ న్యూస్: ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని భీమడోలు తహసీల్దార్ బీ. రమాదేవి అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భీమడోలు శ్రీవేంకటేశ్వర కళాశాల ఆవరణలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్లు, నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలకు తహసీల్దార్ బహుమతులు అందజేశారు. కళాశాల ఆవరణ నుంచి జంక్షన్ కూడలి వరకు ఓటరు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. జంక్షన్ కూడలి వద్ద విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతి ఒక్కరూ డబ్బులు, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిజాయితీగా తమ ఓటును వినియోగించి అర్హులైన నాయకులను ఎన్నుకోవాలని తహసీల్దార్ రమాదేవి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సూపరిండెంట్ సుధాకర్, మండల సర్వేయర్ ధర్మారావు, ఆర్ఐ జగన్నాథరావు, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, వీఆర్వోలు వినయ్, శంకర్, ప్రతాప్, భీమడోలు బీఎల్వోలు, ఎలక్షన్ ఆపరేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం





**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ సూపర్వైజర్ టి.రమ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, యువత ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలనీ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.మన ఓటు మన భవిష్యత్ కు పునాదనీ, బాధ్యతాయుతమైన ఓటరుగా దేశ అభివృద్ధికి తోడ్పడదామని పిలుపునిచ్చారు. సీనియర్ ఓటర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి పెనుగొండ గ్రామ రెవెన్యూ అధికారి టి.సతీష్, చెరుకువాడ గ్రామ రెవెన్యూ అధికారి సీతారామ్, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనది



కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్, ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతని రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను కూటమి నాయకులు బిఎల్ఓలతో కలిసి సాలువ కప్పి సన్మానించి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ ప్రజాస్వామ్యక దేశాలలో భారతదేశానికి తమ ఓటు హక్కు ద్వారా ప్రజలను పరిపాలించే నాయకులను ఎన్నుకునే అవకాశం కలగడం భారతదేశ ప్రజాస్వామ్యానికే గర్వకారణమని తెలియజేశారు.హక్కులు బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ ఓటర్లు దినోత్సవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,కొకా తాతయ్య, దున్నా భోగేశ్వర రావు,బళ్లా రాజు, ఓడుగు గోపాలం, వాతాడి రాంబాబు, బి ఎల్ వోలు గంగా శంకర్, డేవిడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఓటర్లను సత్కరించిన నాయకులు



**చాట్రాయి,మేజర్ న్యూస్,** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని సీనియర్ సిటిజన్ ఓటర్లను నాయకులు సత్కరించారు. చనుబండ గ్రామంలో సొసైటీ అధ్యక్షులు మొరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ఆరుగొలను పేటలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఓటర్లను సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. 18 సంవత్సరాల నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. తప్పనిసరిగా ఓటు వేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పానుగళ్ల వెంకటేశ్వరరావు, కందుల కృష్ణ , నక్కా వెంకటేశ్వర రావు, ఫిరంగి పుల్లయ్య, మోరంపూడి నరసింహారావు, మోదుగు ముత్తయ్య, దార్ల సురేష్,చెవ్వా నారాయణరావు, సచివాలయం అధికారులు, వీఆర్ఓ శోభన్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతీ ఒక్క పౌరుని బాధ్యత





**– 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతీ ఒక్క పౌరుని సామాజిక బాధ్యతని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉత్తమ నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. జిల్లాల్లో 16 లక్షల 42 వేల 3 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 8 లక్షల ఒక వెయ్యి 57 మంది పురుషులు కాగా, 8 లక్షల 40 వేల 853 మంది మహిళలు,1031 మంది థర్డ్ జెండర్,19 వేల 936 మంది విభిన్నప్రతిభావంతులు ఉన్నారన్నారు. 27 వేల 144 మంది కొత్తగా ఓటుహక్కు పొందారన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయడం లేదా, వెబ్సైటులో ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని, తమ ఓటు వివరాలు పరిశీలించు కోవచ్చన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఉత్తమమైన పాలన మూల స్తంభం వంటిదని, అందుకు ప్రతీ ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉత్తమ నాయకులను ఎన్నుకోవాలన్నారు.అనంతరం 80 సంవత్సరాల వయస్సు నిండి ప్రతీ ఎన్నికలలోనూ ఓటు హక్కు వినియోగించుకుంటున్న తనికెళ్ళ రామకృష్ణారావు,ఎం. సత్యనారాయణ మూర్తి, సి హెచ్. కృష్ణంరాజు, ఎన్.శ్రీమన్నారాయణ, విభిన్న ప్రతిభావంతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు పూలమాల, శాలువా, మెమెంటో తో సత్కరించారు. నూతనంగా ఓటరుగా నమోదైన విద్యార్థిని, విద్యార్థులకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు.ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యత, వినియోగంపై పాఠశాల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలు విజేతలకు బహుమతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ. కె. సుబ్బారావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ విధమ్మ అమ్మవారి ఉత్సవాలు



**జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ విదమ్మ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విధమ్మ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో జంగారెడ్డిగూడెం పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారు తీర్థ ప్రసాదాల స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దలు సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ తూటి కుంట దుర్గారావు మాట్లాడుతూ రజకుల కుల దైవమైన శ్రీశ్రీశ్రీ విదమ్మ అమ్మవారి ఉత్సవాలు సుమారు 90 సంవత్సరాలు నుండి పట్టణంలో నిర్వహిస్తున్నామని అమ్మవారి ఆశీస్సులు రజక సోదర ,సోదరీమణులకు అలాగే జంగారెడ్డి గూడెంపట్టణంలో ఉన్నటువంటి ప్రజలందరకు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.అలాగే ఉత్సవంలో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వడిగళ్ళ శ్రీనివాస్ కార్యదర్శి పాలు లక్ష్మణరావు ఉపాధ్యక్షులు మోటమర్రి సూరిబాబు పాలూరి శ్రీనివాసరావు వేములపూడి నాగరాజు వడిగల యేసు కొండపల్లి వీర్రాజు కసింకోట సతీష్ వేములపూడి బాబాజీ మండపల్లి వెంకట రామయ్య మడక అప్పారావు ఇంకా సంఘ పెద్దలు,సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రుస్తుంబాదలో హెల్మెట్లు పంపిణీ చేసిన తహసిల్దార్



**నరసాపురం రూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని రుస్తుం బాద పంచాయతీ పోలింగ్ స్టేషన్ నెంబరు 55.56.57.58 యంగ్ ఓటర్లకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం దగ్గర జరిగిన ఈకార్యక్రమానికి తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ అతిథులుగా హాజరయ్యారు. సర్పంచ్ బందెల భారతి మాట్లాడుతూ యువ ఓటర్లకు హెల్మెట్ లు బహుమతిగా ఇవ్వటం ఎంతో శ్రేయస్సు కరమన్నారు. ఈ సందర్భంగా ఓటర్లు ఉద్యోగులతో ప్రమాణం చేయించారు. ఉప సర్పంచ్ యడ్లపల్లి కాశి అన్నపూర్ణ, బందెల రవీంద్ర, కార్యదర్శి శేఖర్ బాబు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో కోడిపందాలపై పోలీసుల దాడి

**– ఏడుగురు అరెస్ట్ – 4 పందెం కోళ్ళు,రూ.3లక్షల 80వేల నగదు స్వాధీనం**



**పెదవేగి, మేజర్ న్యూస్ :** పెదవేగి మండలంలోని జగన్నాధపురం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారని పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్కి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ హరి గోపాల్, దెందులూరు ఎస్ఐ శివాజీ వారి సిబ్బంది తో కలిసి కోడి పందేలు స్థావరంపై దాడి చేసి 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3లక్షల 80 వేల నగదు, 3 మోటార్ సైకిళ్లు, 4 కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామని పెదవేగి ఎస్ఐ హరి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పెదవేగి సిఐ సిహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కొరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసామని, పేకాట కోడి పందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయి అని, మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. ఎవరు ఈ తరహా చట్ట విరుద్ధ కార్యక్రమాల కు పాల్పడినా, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రజలు తమ భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే వారి సమాచారాన్ని డయల్ 112కి గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## ఓట్ల ప్రాముఖ్యతను వివరించిన టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి

**– ముత్యాలపల్లిలో ఓటర్ల దినోత్సవం**



**మొగల్తూరు,మేజర్న్యూస్:** మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓట్ల ప్రాముఖ్యతను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,టీడీపీ అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నరసాపురం మండలం పార్టీఅధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, సంకు భాస్కర్ నాయుడు, జిల్లా కార్యదర్శి బాలం ప్రతాప్, తాడివాడ రమేష్, నాగిడి రాంబాబు, నాట్ర నరేష్ కుమార్ పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో అప్పనవీడు జడ్పీ విద్యార్థికి 3వ స్థానం



**పెదపాడు,మేజర్న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం–2026 సందర్భంగా జిల్లా స్థాయిలో ఏలూరులో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో భారత ప్రజాస్వామ్యంలో పౌరుడు కేంద్ర బిందువులిఅనే అంశంలో పెదపాడు మండలం అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థిని డీ గేయశ్రీ దుర్గ జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించగా ఆదివారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ కె వెట్రిసెల్వి జాతీయ ఓటర్ల దినోత్సవ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రశంసా పత్రం , మెమెంటో అందించారు. విజయం సాధించిన విద్యార్థి గేయశ్రీ ని, శిక్షణను అందించిన అస్మాదిల్దార్ బేగం ఉపాధ్యాయులను స్థానిక ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మోగంటి లక్ష్మీ దుర్గ, తదితరులు విజేతను అభినందించారు.

## మంచి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలి

**– ప్రజారోగ్యం కోసం సురక్షితమైన మంచినీరు : మంత్రి 'నిమ్మల'**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రజారోగ్యం కోసం సుర క్షితమైన మంచినీటిని అందించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఈమంచి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పాలకొల్లు మండలం గవరపేటలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ప్రజలకు అందించిన నీరు కేవలం ఇంటి ముందు కల్లా పేసుకోడానికి మాత్రమే పనికొచ్చేదని విమర్శించారు. గ్రామాలలో తాము పర్యటిస్తు న్నప్పుడు 2014లో జరిగిన అభివృద్ధి పనులు మాత్రమే నడిపిస్తున్నాయని అన్నారు.

నేడు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోడీ ఎంతో కష్టపడి పని చేస్తున్నారని అన్నారు.కాబట్టి రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగర రామ్మోహన్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దగ్గులూరు,గవరపేట, పాలమూరు గ్రామాల్లో 1.67 కోట్ల వ్యయంతో చేపట్టిన మంచినీటి పథకాలకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు.

# స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి





– శ్రీశ్రీశ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు
– సమర్పించిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథసప్తమి వేడుకలు రంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథ సప్తమి ఉత్సవాలకు ఆదివారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధికి ఆలయ అధికారులు, వేద పండితులు, గ్రామస్తులు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి కొలుసు పార్థసారథి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శనలు, సాంస్కృతి కార్యక్రమాలను తిలకించి మంత్రి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి ప్రార్థించానన్నారు. వచ్చేఏడాది స్వామిసన్నిధిని సుమారు రూ 15 కోట్లతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు, ఇప్పటికే సుమారు రూ 3.50 కోట్లతోఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం ఆగిరిపల్లి స్వామి వారిసన్నిధిని త్వరలో సుమారు. రూ 15 కోట్లతో టూరిజం గెస్ట్ రూమ్స్, కాటేజెస్, భక్తులకు విశ్రాంతి భవనాలు ఇలా పలు భవనాలు నిర్మించి సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, భక్తులు సౌకర్యార్థం భోజనశాలలు నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా ఆగిరిపల్లి స్వామివారి ఆలయాన్ని త్వరలో తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా రానున్న మూడు సంవత్సరాల్లో ప్రభుత్వ సాయం రూ 3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు. అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు.స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ అవకాశాలు ద్వారా మంచి పరిపాలన అందాలన్నారు.

## 26,29 తేదీలలో పీజీఆర్ఎస్ రద్దు : జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ నెల 29న పెనుమంట్ర ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించేందుకు తలపెట్టిన ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని కూడా పరిపాలన కారణాలు దృష్ట్యా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఫిర్యాదులు అందజేయడానికి ఎవరు జిల్లా కలెక్టరేట్, డివిజన్, మండల కార్యాలయాలకు రావద్దని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ నాయకులతో ఇంచార్జి వడ్డి రఘురామ్ భేటీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం రూరల్ మండలం మాధవరం, వీరంపాలెం తదితర గ్రామాల నుండి వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. పార్టీని బలోపేతం చేసే విధంగా చేయవలసిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ నెలలో జరగబోయే నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంకు సంబంధించి అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, ఎంపీపీ పొనుకుమాటి శేషులత, ముప్పిడి వెంకటరామిరెడ్డి (పెద్ద అబ్బులు) రెడ్డి రమేష్ రెడ్డి,ముప్పిడి రమేష్ రెడ్డి, మాకిరెడ్డి అఖిల్ రెడ్డి, ముప్పిడి బ్రహ్మానంద రెడ్డి,రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుశం మునియ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ విజయానంద్‌చే బిఎల్ఓ స్వాతికి అవార్డు





**విజయవాడ / టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏకైక ఏకైక బిఎల్వోగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన టి.నర్సాపురం మండలం వెలగపాడు సచివాలయ మహిళా పోలీస్ సరిపల్లి స్వాతి విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తమ బిఎల్వో అవార్డు,ప్రశంసా పత్రం,5వేల రూపాయలు నగదు ప్రోత్సాహం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల అధికారులు నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఓటర్లు తమ ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలని సూచించారు.

# పేద ప్రజల దేవుడు వైయస్సార్







– చిన్నంపేటలో వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి పేర్ని నాని
– ప్రజల్ని మోసం చేసిన కూటమి ప్రభుత్వం : శ్యామల

**చాట్రాయి,మేజర్ న్యూస్** మండలంలోని చిన్నంపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ నాయకుడు పరసా చెన్నారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సినీనటి శ్యామల,జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరావు, నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు,కార్మూరు వెంకటరెడ్డి, దేసిరెడ్డి రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నానీ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో కొలువై ఉన్న దేవుడు వైయస్సార్ అని ఆయన అడుగుజాడల్లో మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అబద్దాల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వైసిపి అధికార ప్రతినిధి సినీనటి శ్యామల మాట్లాడుతూ మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఉచిత గ్యాస్ పథకం అని చెప్పి అబద్ధపు మాటలు చెప్పారన్నారు.

## టిడిపి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే బడేటి హాజరు



**భీమవరం/ఏలూరు,మేజర్ న్యూస్:** భీమవరంలోని ఆనంద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవంలో ఆదివారం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామ లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ జోన్ 2 పరిశీలకులు మందలపు రవి, మాజీ ఎమ్మెల్సీ ముంగర వెంకటేశ్వరరావు, వలవల బాబ్జి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్ తో పాటు బడేటి చంటి పాల్గొని జిల్లా నూతన అధ్యక్షులు మంతెన రామరాజు,ఇతర కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ప్రత్యేక అతిథిగా సర్పంచ్ 'కాపా'



**నూజివీడు,మేజర్ న్యూస్:** రాష్ట్ర గర్వకారణంగా నూజివీడు నియోజకవర్గం పరిధిలోని, నూజివీడు మండలం కొత్త రావిచర్ల గ్రామం నిలిచింది. గ్రామాభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తూ, అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం చేత రాష్ట్ర ఉత్తమ గ్రామంతో పాటు ఉత్తమ సర్పంచ్ గా ఎంపికైన కొత్త రావిచర్ల గ్రామ సర్పంచ్, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావుకి అరుదైన గౌరవం దక్కింది.భారత ప్రభుత్వం నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ (జనవరి 26,2026) వేడుకలకు ఢిల్లీలోని కర్తవ్య పథ్?లో పాల్గొనవలసిందిగా ఆయనకు అధికారికంగా ఆహ్వానం అందింది. దేశ రాజధానిలో జరిగే ఈ ప్రధాన జాతీయ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావడం మన ప్రాంతానికే కాక, రాష్ట్రానికే గర్వకారణమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని చెప్పారు. జాతీయ వేడుకలకు ప్రత్యేక అతిథిగా ఆహ్వానించడం రాష్ట్రానికే గర్వకారణం అని అన్నారు.

## కప్పల పేటలో మాజీ మంత్రి కొత్తపల్లికి సత్కారం





**నర్సాపురం,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ను 24 వ వార్డు కప్పల పేటలూధరన్ చర్చి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆదివారం సంఘస్తులు కొత్తపల్లి తో ఆత్మీయ సమావేశంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ సంఘస్తులు చూపిన ప్రేమను ఎన్నటికీ మరువలేమన్నారు. అనేక ఎన్నికలలో ఈ వార్డు సభ్యులంతా నా వెన్నంటి ఉండి విజయానికి కృషి చేశారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సుబ్బారాయుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాముల ఆనందరాజు, గంట ఆనందరాజు, సంఘ సభ్యులతో పాటు యాదవ రెడ్డి మహేష్, కోనప రెడ్డి యేసు తదితరులు పాల్గొన్నారు.